Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం 29/08/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు



**టి మీడియా , ఆగస్టు 28, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టారు. రాఖీ పండుగను పునస్కరించుకొని శుక్రవారం ఎర్రవల్లిలోని నివాసంలో గులాబీ అధినేతకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుల ఉమలు రాఖీలు కట్టారు. అనంతరం వారికి కానుకలు అందజేశారు కేసీఆర్. ఆపై ఉమ, సునీతలు ఆయన దీవెనలు తీసుకున్నారు. కేసీఆర్ శోభ దంపతులు ఉమ, సునీతను ఆశీర్వదించారు.రాఖీ పండుగ సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి బీఆర్ఎస్ మహిళా నేతలు తరలివెళ్లారు. తమ అభిమాన నాయకుడు, పార్టీ అధినేత.. పెద్దన్నలాంటి కేసీఆర్‌కు తుల ఉమ, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారికి కానుకలు అందించిన కేసీఆర్ దంపతులు.. ఇద్దరినీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు

# రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది



**▶▶| సీఎంకు బంగారు రాఖీ కట్టిన కొండా సురేఖ**

**టి మీడియా , ఆగస్టు 28, హైదరాబాద్ బ్యూరో :** రక్షాబంధన్?ను పురస్కరించుకొని మంత్రులు కొండా సురేఖ, సీతక్క సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత తొలిసారి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ రేవంత్? రెడ్డికి బంగారు రాఖీ కట్టారు. ఆయనతో పాటు కుటుంబసభ్యులకూ రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ‘సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. సీఎం మనవడు, అల్లుడికి కూడా రాఖీ కట్టాను. పండుగ వాతావరణంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయను. నేను అందరికీ సోదరినే. సీఎం రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఇవ్వాలని, ఆడబిడ్డల ఆశీర్వాదాలు రేవంత్ రెడ్డికి ఎప్పుడూ ఉండాలని దేవుడిని కోరుకున్నా’ అని తెలిపారు.

పరకాల వివాదం తర్వాత తొలిసారి పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీస్ ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సురేఖ సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

మరోవైపు ప్రతి (మిగతా 2లో)

# నేపాల్‌లో వరద సహాయక చర్యలపై సమీక్ష

**▶▶| వరదల బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం**

**▶▶| నెల జీతం విరాళంగా నేపాల్ మంత్రులు**

**టి మీడియా , ఆగస్టు 28, ఢిల్లీ బ్యూరో :** వరదలతో అతలాకుతలమైన పొరుగుదేశం నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక, గాలింపు చర్యలపై భారత్? ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుత పరిస్థితులపై విదేశాంగ మంత్రి ఎస్? జైశంకర్ సమీక్షించారు. నేపాల్‌లో సహాయక చర్యలకు భారత్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. మరోవైపు నేపాల్ మంత్రులు తమ నెల జీతాన్ని విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

కాఠ్?మాండూ, బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయాలతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నట్లు జైశంకర్ తెలిపారు. నేపాల్‌లో ఉన్న భారతీయుల క్షేమం, ప్రస్తుత పరిస్థితిపై తాజా సమాచారం సేకరించినట్లు పేర్కొన్నారు. నేపాల్‌కు మరింత సహాయ సామగ్రి పంపే అంశంపైనా విదేశాంగ శాఖలోని సంబంధిత విభాగాలతో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. ఇప్పటికే భారత్ సహాయ చర్యల్లో భాగస్వామ్యం కాగా, అవసరమైన మరిన్ని వస్తువులను



పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా, ఆయన మంత్రివర్గ సహచరులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ ఒక నెల జీతాన్ని ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. రసువా జిల్లాలోని భోటే కోశీ ప్రాంతంలో వరదల వల్ల జరిగిన నష్టం, సహాయక చర్యలు, పునరావాసం, పునర్నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. వరదలతో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపార సంస్థలకు ప్రత్యేక సహాయ, పునరావాస ప్యాకేజీ సిద్ధం చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు.

### భారత్ నుంచి 25 వేల టన్నుల డీఏపీ

వ్యవసాయ రంగానికి ఇబ్బందులు తలెత్తకుండా నేపాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ నుంచి 25 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ (మిగతా 2లో)

# వాల్మీకి కార్పొరేషన్ అవినీతి ఆరోపణలు



**▶▶| కర్ణాటక మంత్రి నాగేంద్ర రాజీనామా**

**టి మీడియా , ఆగస్టు 28, బెంగళూరు :** కర్ణాటకలోని డీకే శివకుమార్ మంత్రివర్గం నుంచి కాంగ్రెస్ నేత బీ. నాగేంద్ర రాజీనామా చేశారు. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని బీజేపీ ఆరోపణల నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. 2024 మే నెలలో కార్పొరేషన్ అకౌంట్స్ ఆఫీసర్ చంద్రశేఖరన్ అనధికారిక నిధుల మళ్లింపుపై సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకోవడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అప్పట్లో సిద్ధరామయ్య ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న నాగేంద్ర జూన్ నెలలో తొలిసారి రాజీనామా చేశారు. ఆ తర్వాత సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యాక, ఆగస్టు 3న నాగేంద్రను మళ్లీ క్యాబినెట్‌లోకి తీసుకుని ప్రణాళిక, గణాంకాల శాఖను అప్పగించారు. తాజాగా రాజీనామా ప్రకటిస్తున్న సమావేశంలో నాగేంద్ర తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాజ్యాంగంపై తనకు నమ్మకం ఉందని, అసెంబ్లీలో తనపై వచ్చిన ఆరోపణల గురించి చర్చిద్దామని ఎన్నిసార్లు పిలిచినా బీజేపీ నేతలు ముందుకు రాలేదని విమర్శించారు. బీజేపీకి గిరిజన వ్యతిరేక ఆలోచనా విధానం ఉందని, వారు మనుస్మృతిని రుద్దాలని చూస్తున్నారని ఆరోపించారు. తాను దళితుడిని అయినందుకే తనను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# చైనాలో భూకంపం



**▶▶| రిక్టర్‌స్కేల్‌పై 5.1 తీవ్రతతో నమోదు**

**▶▶| నేపాల్‌లో మరో హెచ్చరిక జారీ**

**టి మీడియా , ఆగస్టు 28, ఢిల్లీ బ్యూరో :** చైనాలోని సిచువాన్‌లో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో పొరుగున ఉన్న నేపాల్‌కు శుక్రవారం మరో వరద హెచ్చరిక జారీ అయింది. భూకంప దాటికి చైనా, నేపాల్? సరిహద్దు? ప్రాంతంలో ఉన్న ఆనకట్ట తెగిపోయిందని పోలీసులు భావిస్తున్నారు. అలాగే, ఎగువ నుంచి వస్తున్న భారీ నీటి ప్రవాహం నది నీటిమట్టం పెరిగే ప్రమాదం ఉన్నందున, నేపాల్‌లోని ప్రభావిత ప్రాంతమైన త్రిశూలి ప్రాంతాన్ని మరోసారి ఖాళీ చేయిస్తున్నట్లు నేపాల్ పోలీసులు తెలిపారు. బీజింగ్ కాలమానం ప్రకారం మధ్యాహ్నం సంభవించిన ఈ భూకంపం భూమికి 13 కి.మీ. లోతులో సంభవించినట్లు తెలుస్తోంది.

పైనుంచి బురదతో కూడిన నీటి ప్రవాహం వేగంగా వస్తుండటంతో, నేపాల్‌లోని త్రిశూలి పరివాహక ప్రాంతాన్ని అధికారులు తక్షణమే ఖాళీ చేయాలని ఆదేశించారు. రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొంటున్న సైన్యం, భద్రతా సిబ్బంది, స్థానిక ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని నేపాల్ పోలీసులు ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. కాగా, చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని లాంగ్‌చాంగ్ నగరాన్ని భూకంపం కుదిపేసిందని చైనా భూకంప నెట్‌వర్క్? సెంటర్ తెలిపినట్లు నివేదించింది.

మరోవైపు, నేపాల్?లో వరద వల్ల నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. కాబట్టి సహాయక చర్యల్లో పాల్గొన్న వాహనాలను వెనక్కి తిరిగివస్తున్నాయని చెప్పారు. నేపాల్?కు మరో తీవ్రమైన వరద ముప్పు పొంచి ఉందని అన్నారు. పైనుంచి వస్తున్న భారీ నీటి ప్రవాహం వల్ల నేపాల్‌లోని త్రిశూలి ప్రాంతంలో ప్రజలను మరోసారి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. అలాగే, నేపాల్– చైనా సరిహద్దు సమీపంలో భోటే కోషి నది దిగువన ఉన్న ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని నేపాల్ జలవిజ్ఞాన, వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ సరస్సులో సుమారు 20 లక్షల క్యూబిక్ మీటర్ల నీరు చేరిందని, రానున్న మూడు రోజుల్లో మరో 30 లక్షల క్యూబిక్ మీటర్ల నీరు అందులోకి (మిగతా 2లో)

# నేపాల్ ఆకస్మిక వరదలు

**▶▶| తీవ్రంగా దెబ్బతిన్న భారత్ సరిహద్దు వాణిజ్యం**

**టి మీడియా , ఆగస్టు 28, ఢిల్లీ బ్యూరో :** నేపాల్‌లో రసువా జిల్లాలో కొన్ని అడుగుల ఎత్తున మొదలైన వరద, బురద ప్రవాహం పోటెత్తి దిగువకు ప్రవహించి పలు జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. పలు భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కాగితపు పడవల్లా కొట్టుకుపోయాయి. పరుగెత్తుతున్న ప్రజలను వరద కమ్మేసింది. జంతువులు, చెట్లు వరదలో కలిసిపోయాయి. భూకంపంతో మంచు, రాళ్లు, శిథిలాలు కొట్టుకొచ్చి లిండే నదిలో ప్రవాహానికి తాత్కాలికంగా (మిగతా 2లో)



# నేపాల్‌లో వరద సహాయక చర్యలపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఎరువులను ప్రభుత్వాల మధ్య ఒప్పందం (+2+) విధానంలో కొనుగోలు చేసేందుకు కృషి సామగ్రి కంపెనీ లిమిటెడ్‌కు సూత్రప్రాయ అనుమతి ఇచ్చింది. వరదల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతినడం, పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడటంతో ఎరువుల సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

**జిన్‌పింగ్ అధ్యక్షతన అత్యవసర సమీక్ష**

నేపాల్–టిబెట్? సరిహద్దు వరదలపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కూడా అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన, సహాయక, గాలింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విపత్తులో మృతిచెందిన వారికి సంతాపంగా సమావేశంలో జీ జిన్‌పింగ్, ఇతర నేతలు కొద్దిసేపు మౌనం పాటించారు. గల్లంతైన చైనా, విదేశీ పౌరులందరినీ గుర్తించి రక్షించేందుకు శాస్త్రీయంగా గాలింపు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**భారత్–నేపాల్ వాణిజ్యానికి వరద దెబ్బ**

వరదల ప్రభావం భారత్–నేపాల్ సరిహద్దు వాణిజ్యంపైనా పడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా సోనౌలి సరిహద్దు వద్ద నేపాల్‌లోకి వెళ్లాల్సిన సరకు వాహనాలు భారీగా నిలిచిపోయాయి. భారత వైపు సుమారు 16 కిలోమీటర్ల మేర ట్రక్కుల క్యూ ఏర్పడింది. కాఠ్?మాండూ సహా నేపాల్‌లోని వివిధ ప్రాంతాలకు సరుకులు తీసుకెళ్లే వాహనాలు రహదారులు దెబ్బతినడంతో ముందుకు కదలలేకపోతున్నాయి. రాకపోకలు ఆలస్యమైతే ఇరు దేశాల మధ్య సరకు సరఫరాపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. సోనౌలి వద్ద పర్యవేక్షణ పెంచి వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు.

**నేపాల్?కు మళ్లీ వరద ముప్పు**

ఇదిలా ఉండగా, నేపాల్–టిబెట్ సరిహద్దుల్లో బారియర్ లేక్ కట్ట బద్దలైంది. వరద శిథిలాలతో ఏర్పడిన ఆ భారీ సరస్సు కట్ట శుక్రవారం బద్దలైంది. టిబెట్ వైపున గిరోంగ్ పోర్టుకు కేవలం 10కిలోమీటర్ల దూరంలో శిథిలాలతో ఏర్పడ్డ సరస్సు కట్ట తెగిపోయిందని నేపాల్ పోలీసులు అత్యవసర అలర్ట్ జారీ చేశారు. భోటే కోశీ, త్రిశూలీ నదీ పరివాహక స్థానికులు, భద్రతా బలగాలు, రెస్క్యూ సిబ్బంది వెంటనే సురక్షిత జోన్లకు వెళ్లిపోవాలని హెచ్చరించారు. విపత్తు సంభవించిన ప్రాంతంలో బురద, నీటి మట్టం అమాంతం పెరుగుతోందని, మరో భారీ వరద ముంచెత్తే ముప్పు ఉందని నేపాల్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. అటు టిబెట్‌లో చైనా సైతం తన సహాయక చర్యలను పూర్తిగా నిలిపేసింది.

# రేవంత్ రెడ్డికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టడం సంతోషంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులతో పాటు మహిళా కమిషన్ చైర్?పర్సన్ గద్వాల విజయలక్ష్మి, సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బ్రహ్మకుమారీస్, కాంగ్రెస్ మహిళా నాయకులు, మలక్?పేటలోని గవర్నమెంట్ హైస్కూల్ ఫర్ ది బ్లైండ్ గర్ల్స్ విద్యార్థినిలు రాఖీ కట్టారు.

# చైనాలో భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

చేరే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఆనకట్ట తెగిపోయే ప్రమాదం ఉందని చైనా అధికారులు నేపాల్‌కు తెలియజేశారు.

**ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ చర్యల్లో పాల్గొన్న భద్రతా దళాలు**

మరోవైపు, భౌగోళిక సవాళ్లు ఉన్నప్పటికీ నేపాల్? సైన్యం సహాయక చర్యలను కొనసాగిస్తోందని ప్రతిపక్ష నాయకుడు భీష్మరాజ్? పేర్కొన్నారు. త్రిశూలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "సైన్యం, హెలికాప్టర్? బృందం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి. ఈ ఆపరేషన్?లో రెండు సైనిక హెలికాప్టర్?లతో పాటు, ఇతర ప్రైవేటు రంగానికి చెందిన మరికొన్నింటిని రంగంలోకి దించారు. అందుబాటులో ఉన్న ప్రతి వనరునూ వినియోగించుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ అధికారి మీడియాతో మాట్లాడారు. తాము కాఠ్మండు నుంచి వచ్చామని, ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రభుత్వం, నేపాల్? ప్రభుత్వం రెండూ కలిసి శిథిలాలను తొలగించే పనిలో నిమగ్నమై ఉందని పేర్కొన్నారు.

**పెరుగుతున్న మృతుల సంఖ్య**

నేపాల్‌లోని రసువా జిల్లాలో సంభవించిన వినాశకరమైన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య శుక్రవారం నాటికి 469కి చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సుమారు 1,545 మంది గాయపడ్డారని నేపాల్ పోలీసులు తెలిపారు. అత్యధికంగా చిత్వాన్ జిల్లాలో 178 మృతదేహాలు లభ్యమయ్యాయని, ఆ తర్వాత ఎన్‌పీ ఈస్ట్‌లో 110, గోర్ఖాలో 44, నువాకోట్‌లో 37, ధాడింగ్‌లో 33, తనాహున్‌లో 28, ఎన్‌పీ వెస్ట్‌లో 27, రసువాలో 12 మృతదేహాలు దొరికాయని చెప్పారు.

వరద బురదలో చిక్కుకుపోయిన తర్వాత బయటపడిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఒక స్థానికుడు ఇలా అన్నారు. "మేం చాలా బురదలో చిక్కుకుపోయాము. మా ఇళ్లు, దుకాణాలు, సామాన్లను అన్నింటిని కోల్పోయాం. మేం మా పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో మొదట భూమి కదలడం గమనించాం. కానీ, అది సాధారణమేనని భావించాం. కానీ త్రిశూలి, ధోబీ వాగుల నుంచి నీరు 50 అడుగుల ఎత్తున ఉప్పొంగడం చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యాం. అందులో పడి చాలా మంది కొట్టుకుపోయారు. త్రిశూలి మార్కెట్ ప్రాంతంలో ఒక్క మనిషి కూడా మిగల్లేదు. మేము ఎలాగోలా తప్పించుకోగలిగాము" అని ఆందోళన వ్యక్తం చేశారు

# నేపాల్ ఆకస్మిక వరదలు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుపడ్డాయి. అడ్డంకి తొలగిపోగానే అది ఉప్పెనై భారీగా వరద, బురద దిగువకు పోటెత్తింది. అది భోటే కోశీ, త్రిశూలి నదుల ప్రవాహాన్ని బీభత్సం చేసింది. టిబెట్‌లోనూ వరద భారీ విధ్వంసం సృష్టించింది. భవనాలకు భవనాలే నేలమట్టమయ్యాయి.

**సరిహద్దు వాణిజ్యానికి దెబ్బ**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా భారత్ –పొరుగు దేశం మధ్య సరిహద్దు వాణిజ్యం తీవ్రంగా దెబ్బతింది. ఉత్తర్?ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ మీదుగా కాఠ్మండు, నేపాల్‌లోని ఇతర ప్రాంతాలకు వెళ్లే సరుకు రవాణా వాహనాల రాకపోకలకు, దెబ్బతిన్న, వరద నీటితో నిండిన రహదారుల వల్ల అంతరాయం ఏర్పడింది. నేపాల్‌లోకి ప్రవేశించడానికి ట్రక్కులు వేచి ఉండటంతో, మహారాజ్‌గంజ్‌లోని సోనౌలి సరిహద్దుకు భారత వైపున సుమారు 16 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.

భారీ వరదల నేపథ్యంలో నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతోపాటు ఆయన మంత్రివర్గ సహచరులు తమ ఒక నెల జీతాన్ని 'ప్రధాని విపత్తు సహాయ నిధి'కి జమ చేయాలని శు క్రవారం నిర్ణయించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం, ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ఫేస్‌బుక్ పోస్ట్ ద్వారా ఆ నిర్ణయాన్ని ప్రకటించింది.

**చైనా అధ్యక్షుడు షీ సమావేశం**

నేపాల్ వరదల పరిస్థితులు, సహాయక చర్యలను సమీక్షించేందుకు చైనా అధ్యక్షుడు షీ జిన్?పింగ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

**నేపాల్ వరదల్లో 475 మంది మృతి**

నేపాల్ జల ప్రళయంలో చనిపోయినవారి సంఖ్య 475కు చేరింది. 667 మంది గల్లంతయ్యారని నేపాల్ పర్యాటక బోర్డు తెలిపింది. శుక్రవారం ఉదయం 1,545 మంది రక్షించినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు.

**నేపాల్‌లో మళ్లీ వరద హెచ్చరికలు**

నేపాల్‌కు జలప్రళయం ముప్పు ఉన్నట్లు పోలీస్‌శాఖ హెచ్చరిక జారీ చేసింది. టిబెట్ వైపు ఆనకట్ట తెగిపోయినట్లు ట్వీట్ చేసింది. రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్న సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించింది. అలాగే ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాని కోరింది. టిబెట్‌లో సహాయక చర్యలను నిలిపివేసిన చైనా టిబెట్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలను చైనా నిలిపివేసింది. మళ్లీ వరదలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అందుకే సహాయక చర్యలను నిలిపివేసినట్లు తెలిపింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రెస్క్యూ సిబ్బందిని వేచి ఉండాలని సూచించింది.

**వరద నష్టంపై చర్చించేందుకు కేబినెట్ సమావేశం**

నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం సింహా దర్బార్‌లోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రారంభమైంది. 10వ తేదీన రసువాలోని భోటేకోషి ప్రాంతంలో సంభవించిన వినాశకరమైన వరదల వల్ల కలిగిన నష్టం, అలాగే సహాయక, పునరావాస, పునర్నిర్మాణ ప్రయత్నాలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడానికి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నేపాల్ ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది.

ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరిన నేపాల్ పోలీస్‌శాఖ

నేపాల్‌కు మరో జలప్రళయం ముప్పు ఉన్నట్లు నేపాల్ పోలీస్‌శాఖ హెచ్చరికలు జారీ చేశారు. ఆనకట్ట తెగిపోవడంతో జలప్రళయం ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరించారు. టిబెట్ వైపు ఆనకట్ట తెగిపోయినట్లు ట్వీట్ చేసిన నేపాల్ పోలీస్‌శాఖ వెల్లడించింది. రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్న సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించింది. ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరింది.

**ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచన**

నేపాల్? పోలీసులు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. టిబెట్ వైపు నుంచి నేపాల్? రసువాలోని భోటేకోషి నదిలోకి భారీ వరద నీరు వచ్చి చేరుతున్నందున, త్రిశూలి నదీ పరీవాహక ప్రాంతంలోని నువాకోట్, ధాడింగ్, చిత్వాన్, గోర్ఖా పరిసర ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అన్నారు.

**నేపాల్ వరదల వల్ల ప్రభావితమైన భారతీయులకు మద్దతు తెలిపిన మమ్దానీ**

నేపాల్– చైనా సరిహద్దు ప్రాంతాల్లో సంభవించిన భారీ వరదల కారణంగా ప్రభావితమైన భారతీయులకు న్యూయార్క్ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ తన సంఘీభావాన్ని ప్రకటించారు. టిబెటన్ భాషలో రాసిన ఒక సందేశం ద్వారా మద్దతును తెలియజేశారు. వందలాది మంది ప్రాణాలను బలిగొని, అనేక మందిని నిరాశ్రయులను చేసిన విపత్కర వరదల వల్ల ప్రభావితమైన నేపాలీ, టిబెటన్ ప్రజలకు మద్దతు ప్రకటించిన కొద్ది గంటలకే ఆయన ఆ సందేశాన్ని విడుదల చేశారు.

"న్యూయార్క్ నగరంలోని చాలా మంది నివాసితులు తమ స్వదేశాల నుంచి బాధాకరమైన వార్తలను విన్నారు. నేపాల్, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో సంభవించిన వరదల వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. సురక్షిత ప్రాంతాలకు ఇంకా చేరుకోని వారు ప్రాణాలను కాపాడుకునే మార్గం కోసం అన్వేషిస్తున్నారు" అని మమ్దానీ పోస్ట్ చేశారు. "భారత్, టిబెట్‌కు చెందిన ప్రజలారా, మీ హృదయాల్లో ఉన్న బాధను మా నగరంలోని మేం అర్థం చేసుకోగలం. ఈ క్లిష్ట సమయంలో మీరు ఒంటరి వారు కాదు. మీకు అండగా న్యూయార్క్ నగరం కూడా ఉంది" అని చెప్పారు.

**వరదలతో దెబ్బతిన్న నేపాల్‌కు ఆస్ట్రేలియా అత్యవసర సహాయం**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా జరిగిన ప్రాణనష్టంపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సంతాపం తెలిపారు. "వినాశకరమైన వరదల తర్వాత సహాయం చేయడానికి ఆస్ట్రేలియా సంక్షోభ, మానవతా ప్రతిస్పందన నిపుణులను పంపుతోంది. మేం ఆహారం, అత్యవసర ఆశ్రయం, వైద్య సహాయంతో సహా మానవతా సహాయాన్ని కూడా అందిస్తున్నాం" అని చెప్పారు. "గల్లంతైన ఆస్ట్రేలియన్ల క్షేమాన్ని నిర్ధరించడానికి మేం అత్యవసరంగా కృషి చేస్తున్నందున, వరద బాధితుల ప్రియజనులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అంటూ పోస్ట్ చేశారు.

నేపాల్–టిబెట్ సరిహద్దులో సంభవించిన జలప్రళయానికి సంబంధించి ఆందోళన కలిగించే కారణాలు వెలుగులోకి వచ్చాయి. భూకంపం కారణంగా కాకుండా దాదాపు 5,200 మీటర్ల ఎత్తులోని భారీ గ్లేసియర్లు విరిగిపడటం వల్లే సునామీల వరదలు పోటెత్తినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విశ్లేషించిన శాటిలైట్ చిత్రాలు ఈ విపత్తు ఎలా జరిగిందో కళ్లకు కట్టాయి.

**సహాయక చర్యల్లో యాపిల్ కంపెనీ**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలలో ప్రాణనష్టం జరగడం పట్ల యాపిల్ సీఈవో టిమ్ కుక్ విచారం వ్యక్తం చేశారు. "నేపాల్, టిబెట్‌లలో సంభవించిన విషాదకరమైన ఆకస్మిక వరదలు, కొండచరియల విపత్తుల వల్ల ప్రభావితమైన వారందరితో మా ఆలోచనలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సహాయక, పునర్నిర్మాణ ప్రయత్నాలకు మద్దతుగా యాపిల్ విరాళం అందిస్తోంది" అని ఆయన తెలిపారు.

**అమెరికా, డబ్ల్యూహెచ్?ఓ మద్దతు**

నేపాల్‌లో సంభవించిన వినాశకరమైన ఆకస్మిక వరదలు, కొండచరియల విపత్తుల నేపథ్యంలో, అమెరికా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆ దేశానికి తమ మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించాయి. వాషింగ్టన్ 500,000 డాలర్ల సహాయాన్ని ప్రకటించగా, డబ్ల్యూహెచ్ఓ అత్యవసర వైద్య సామగ్రిని పంపిస్తోంది.

**భారీగా పెరిగిన మృతుల సంఖ్య**

నేపాల్‌లో బుధవారం సంభవించిన విపత్తులో మరణించిన వారి సంఖ్య 469కి చేరుకుంది. మరో 1600 మందికిపైగా గల్లంతయ్యారు. టిబెట్‌లో ముగ్గురు మృతి చెందగా 558 మంది గల్లంతయ్యారు. గురువారంనాటికి మరణాలు 392గా, గల్లంతైనవారు 1,468గా తేలారు. నేపాల్‌లో 288 మంది భారతీయుల జాడ తెలియడం లేదని భారత విదేశీ వ్యవహారాలశాఖ వెల్లడించింది. ఇందులో తెలుగువారూ ఉన్నారు. మరో 200 మంది టిబెట్ భూభాగంలో చిక్కుకుపోయారని తెలిపింది.

# 'మీ పేర్లు మేం చదవలేం'



● చాయ్ తాగి , బిస్కెట్ తిని

సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్?'!

**టి మీడియా , ఆగస్టు 28, హైదరాబాద్ బ్యూరో :**

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్? నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవలేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు.

20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో సభలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొన్ని ప్రాంతాల్లో 6, 7, 8 ఫారాలను అసలు తీసుకురాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఓటరు నమోదు, సవరణ పత్రాలనూ పంపిణీ చేసినప్పటికీ వాటి గురించి వివరించలేదు. నిరక్షరాస్యులు, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం తెలియని వారిని ఉద్దేశించి కేంద్ర ఎన్నికల సంఘం వార్డు సభల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. అయితే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఓటర్లతో మీ పేర్లు మేము చదవలేం, జాబితాలో మీ పేరును మీరే చూసుకోండని సమాధానమిచ్చారు. ఈ సమస్యకు అసలు కారణం 20 పోలింగ్? కేంద్రాలకు ఒకేచోట సమావేశం నిర్వహించటమేనని అంటున్నారు.

సర్? జాబితాలో ఓటర్ల చిక్కులు ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలో పలుచోట్ల వలస కార్మికుల ఓట్లను ఏఎస్?డీడీ జాబితా కింద తొలగించారు. వాటికి సంబంధించిన వివరాలను ఈ సమావేశంలో వెల్లడించారు. ఇక గ్రేటర్? హైదరాబాద్?లోని జూబ్లీహిల్స్? నియోజకవర్గంలో ఓ వార్డు సభలో సమస్యలు ఎదురయ్యాయి. సుమారు 80 మంది ఓటర్లకు అన్?–మ్యాపింగ్? కింద నోటీసులు వచ్చాయి. 'మేము ఎస్?ఐఆర్?–2002 వివరాలనే అందులో నమోదు చేశాం. యాప్?లో సరిగా అప్?లోడ్? చేయకపోవడం వల్లే మాకు నోటీసులు అందాయి' అని బాధితులు మొర పెట్టుకుంటున్నారు.

**పాతబస్తీలో మరీ దారుణం**

గ్రేటర్? హైదరాబాద్?లోని మూడు జిల్లాల్లో 10 వేల కేంద్రాలు ఉన్నాయి. కానీ 500 ప్రాంతాల్లోనే సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే కొనసాగాయి. ఓటర్లకు ఫారాలు సరిగ్గా పంపిణీ చేయకుండా శుక్ర, శనివారాల నుంచి నోటీసులపై విచారణ ప్రారంభిస్తుండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది. హైదరాబాద్?లోని పాత బస్తీలో మాత్రం మరీ దారుణ పరిస్థితి ఏర్పడింది. అక్కడ నోటీసుల పంపిణీ మూడంకెలకు మించలేదు.

# జలుబు తగ్గదు - జ్వరం విడవదు

● గ్రేటర్ హైదరాబాద్‌పై

'స్వైన్‌ఫ్లూ' పంజా

**టి మీడియా , ఆగస్టు 28, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్? గ్రేటర్? పరిధిలోని ప్రజలపై ఫ్లూ పంజా విసురుతోంది. అయితే చాలా మందిలో ఇన్‌ఫ్లూయెంజాతో పాటు హెచ్1ఎన్1 (స్వైన్‌ఫ్లూ) లక్షణాలు కూడా కనిపిస్తున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. చాలా మంది చిన్నారులు ఫ్లూ లక్షణాలతో నిలోఫర్? ఆసుపత్రికి వస్తున్నారు. కొన్ని రోజులుగా తీవ్ర జ్వరం, జలుబు, దగ్గు, తలనొప్పి లాంటి లక్షణాలతో ఆసుపత్రులకు వస్తున్నారని వైద్యులు పేర్కొన్నారు. అయితే ఈ లక్షణాలు చిన్న పిల్లలతో పాటు పెద్దలకు కూడా ఉంటున్నాయని చెబుతున్నారు.

వైరస్ వ్యాప్తికి అనుకూల వాతావరణం వానలు కురుస్తుండటంతో అంతటా తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. దీంతో ఇన్?ఫ్లూయెంజా, హెచ్?1ఎన్?1 వంటి వైరస్?లు వ్యాప్తి చెందటానికి అనువుగా ఉంటుంది. దగ్గు, తుమ్ముల ద్వారా ఈ వైరస్?లు ఒకరి నుంచి మరొకరికి సులభంగా చేరుతాయి. అలాగే వైరస్? ఉన్న ఉపరితలాలను ముట్టుకుని మళ్లీ ఆ చేతులను తెలియకుండానే ముక్కు, నోరు, కళ్ల వద్ద పెట్టుకుంటుంటారు. దీంతో ఈ వైరస్?లు ఇతరులకు సైతం సోకుతాయి.

గదుల్లోకి వెలుతురు గాలి



వైరస్?లు ఎక్కువగా గాలి, వెలుతురు ఎక్కువగా లేని గదుల్లో ఎక్కువ సేపు ఉండి, అక్కడే వృద్ధి చెందుతాయి. అందుకే గదుల్లోకి వెలుతురు వచ్చేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి వారిపై వైరస్? తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

ఎప్పటికప్పుడు నీళ్లు, ఓఆర్?ఎస్?, కొబ్బరి నీళ్లు అధికంగా తీసుకోవటంతో పాటు వైద్యుల సలహాతో పారాసిటమాల్ వాడటంతో 3–4 రోజుల్లోనే కోలుకోవచ్చు.ఒకవేళ స్వైన్‌ఫ్లూ నిర్ధారణ అయినట్లయితే వైద్యుల సూచనలతో యాంటీ వైరల్ మందులు వాడాలి. వైద్యుల సూచనలు లేకుండా సొంతంగా యాంటీబయోటిక్స్, సిరప్‌లు వాడకూడదు.

చిన్న పిల్లలు, గర్భిణుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. 2–3 రోజులు దాటినా జ్వరం తగ్గకపోవడం, విపరీతమైన లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి.

పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిందే : జలుబు, జ్వరంతో బాధ పడుతున్న పిల్లలను స్కూళ్లకు పంపించకుండా ఇంట్లోనే విశ్రాంతి ఇవ్వాలని ప్రభుత్వ చిన్నపిల్లల వైద్యులు ఉషారాణి తెలిపారు. తుమ్మినప్పుడు నోటికి అడ్డుగా చేతి రుమాలు పెట్టుకోవాలని సూచించారు. అలాగే తరచూ సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని చెబుతున్నారు. బయటకు వెళ్లేటప్పుడు మాస్కు ధరిస్తే ఇతరులకు సోకదని, అలాగే కాలుష్యం బారిన పడకుండా ఉండొచ్చని పేర్కొన్నారు.

# ఈ చిన్నారిది లక్కీ హ్యాండ్



## ⏭ టోకెన్ తీసిన బాలుడి కుటుంబాన్నే వరించిన అదృష్టం

**టి మీడియా , ఆగస్టు 28, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు నేడు లక్కీడ్రా ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికరమైన సన్నివేశం ఎదురైంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీయించగా ఆ చిన్నోడి కుటుంబాన్నే ఇల్లు వరించడం అందరినీ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి సంబంధించిన వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.
చాలా అరుదు ఇలాంటి సన్నివేశాలు పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మీ) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి చేసిన పోస్ట్?లో పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు, చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని ఆయన గుర్తుచేశారు. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారని ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించానని మంత్రి వీడియోను షేర్ చేశారు.నాలుగు రోజుల పాటు లక్కీ డ్రా : మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు హైదరాబాద్?లోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ లక్కీ డ్రా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేసి వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలో తొలి విడతలో భాగంగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో రక్షాబంధన్



**టీ మీడియా ,ఆగస్టు 28 , ఖమ్మం :**
సోదర సోదరీమణుల ఆత్మీయ అనుబంధాలకు ప్రతీకగా నిలిచిన రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. ప్రతి తరగతిలో పాఠశాల విద్యార్థులకు బాలికలు రక్షణ కట్టి తమ అనుబంధాన్ని చాటారు. బాలుర ముంజేతికి రక్షాబంధన్ కట్టి, బాలికలు వారికి మిఠాయిలు తినిపించి ఆప్యాయతను చాటారు. విద్యార్థులందరిలో సోదర ప్రేమ వెల్లి విరిసింది. రాఖీలు కడుతున్నంతసేపు బాలుర ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది. అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాలలోని చెట్లకు విద్యార్థులు రాఖీలు కట్టి తమ వృక్ష బంధాన్ని తెలియజేశారు. దీనితో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు, వాచ్మెన్, డ్రైవర్స్, తమ ఫోటోలు ఎల్లప్పుడూ తీస్తున్న ఫోటోగ్రాఫర్స్ కు పాఠశాల విద్యార్థులు రాఖీలు కట్టడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ "విద్యార్థులలో సహోదర ప్రేమ విలువను తెలియజేసేందుకు రక్షాబంధన్ వేడుకలను పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

**అన్నాచెల్లెళ్ల అనుబంధం...**
జీవితాంతం నిలిచే ఒక మధురమైన బంధం లిచేతికి కట్టే రాఖీ ఒక దారం మాత్రమే కాదు... ప్రేమకు, నమ్మకానికి, ఆప్యాయతకు ప్రతీకలిఅని, పురాణాల కాలం నుండి ప్రత్యేకంగా మన దేశంలోని అన్ని ప్రాంతాలలో రక్షాబంధన్ వేడుకలకు మహోన్నత స్థానం ఉందని పేర్కొన్నారు.
తోడబుట్టిన సోదరులకే కాకుండా ఇతరులను సోదరులుగా భావించి రాఖీలు కట్టే సంప్రదాయం మనదేశానికే సొంతం అని తెలియజేశారు.
రాఖీ పర్వదినం ప్రజలందరిలో అనురాగ ఆప్యాయతలను, ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు."
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్‌లో వైద్యుడి సూచనలు

## ⏭ ఆస్పత్రిలో నర్సు, కాంపౌండర్ కలిసి వైద్యం

## ⏭ వికటించి గర్భిణి మృతి

**టి-మీడియా ఆగస్టు 28, మార్కాపురం :**
ఫోన్?లో వైద్యుడి సూచనలు పాటిస్తూ నర్సు, కాంపౌండర్? కలిసి అందించిన చికిత్స వికటించి ఐదు నెలల గర్భిణి మృతి చెందింది. ఈ విషాద ఘటన మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో చోటు చేసుకుంది. వై.పాలెం మండలంలోని మురారిపల్లెకు చెందిన షేక్.మాబున్నీ(25) అయిదు నెలల గర్భిణి. బుధవారం కడుపులో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు వై.పాలెంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న డాక్టర్స్ ప్రజా వైద్యశాలకు తీసుకొచ్చారు. ఇది ప్రైవేటు వైద్యశాల. ఇక్కడ ఎంబీబీఎస్ వైద్యుడు లేరు. సిబ్బందే అన్నీ తామై నిర్వహిస్తున్నారు. ఐదు నెలల గర్భిణి అయిన మాబున్నీకి అబార్షన్ చేయాలని వారు నిర్ణయించారు. అనంతరం గురువారం ఒక వైద్యుడిని ఫోన్‌లో సంప్రదించారు. ఆయన ఫోన్?లో సూచనలు ఇస్తుంటే నర్సుతో కలిసి కాంపౌండర్ శ్యామ్ ఆమె కడుపులోని పిండాన్ని తీసేందుకు యత్నించాడు. ఆ వైద్యం విఫలమై మాబున్నీ మృతిచెందింది.

# జర్నలిజం ముసుగులో రౌడీయిజాన్ని అంగీకరించం

## ⏭ టీ మీడియా దమ్మపేట ప్రతినిధి తొలగింపు

జర్నలిజం ముసుగులో రౌడీయిజానికి పాల్పడే చర్యలను టీ మీడియా (తెలుగు డిజిటల్) పూర్తిగా వ్యతిరేకిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఐటీ ఎథిక్స్ కోడ్--2021కు అనుగుణంగా టీ మీడియా తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీ మీడియాకు సంబంధించిన అన్ని చెల్లింపులు చట్టబద్ధంగా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జరుగుతాయి.
ఈ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, బ్లాక్‌మెయిల్ చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట ప్రాంతానికి టీ మీడియా ప్రతినిధిగా ఉన్న కిరణ్‌ను సంస్థ నుంచి తొలగించడం జరిగింది.
చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వ్యక్తులపై పోలీసులు చట్టపరంగా తీసుకునే చర్యలను టీ మీడియా సమర్థిస్తుంది. అయితే, వ్యక్తిగతంగా ఎవరైనా చేసిన చట్టవిరుద్ధ చర్యలకు టీ మీడియా సంస్థకు ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం చేస్తున్నాము.
టీ మీడియా తన విలేకరులకు ఎటువంటి టార్గెట్లు నిర్దేశించదు. సంస్థ నుంచి సేవలు పొందే ప్రతి ఒక్కరూ, వారు విలేకరులైనా సరే, నిర్ణయించిన సర్వీస్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. ఆ చెల్లింపులు కూడా ఆన్‌లైన్ పేమెంట్ల ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.
వార్షికోత్సవాలు, క్యాలెండర్లు వంటి ప్రత్యేక సందర్భాల్లో సంస్థ తరఫున సంబంధిత క్లయింట్లకు అధికారిక లేఖ అందజేయడం ద్వారా మాత్రమే అభ్యర్థించడం జరుగుతుంది.
టీ మీడియాలో పనిచేసే విలేకరులు సంస్థకు శాశ్వత ఉద్యోగులు కాదని కూడా తెలియజేస్తున్నాము. కిరణ్ వ్యక్తిగతంగా చేసినట్లు ఆరోపణలు ఉన్న చట్టవిరుద్ధ చర్యలకు టీ మీడియాకు ఎటువంటి సంబంధం లేదా బాధ్యత ఉండదు.

**వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేసే అవకాశం**
టీ మీడియా ఈ-పేపర్ మరియు వెబ్‌సైట్‌లో సంస్థకు సంబంధించిన లేదా ప్రచురితమైన వార్తలకు సంబంధించిన ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.
ఫిర్యాదులను 8919710365 వాట్సాప్ నంబర్‌కు కూడా పంపవచ్చు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, సాధ్యమైనంత వరకు 15 రోజులలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాము.

**ఇట్లు,**
**టీ మీడియా (తెలుగు డిజిటల్) కుటుంబం**
**శనగపాటి మురళీ కృష్ణ**
**ఇండిపెండెంట్ జర్నలిస్టు**
**చైర్మన్, టీ మీడియా**
**సెల్: 8919710365**

# 'పార్టీ మారినందుకు మా సార్‌కు ఈ అవకాశమిచ్చారు'

## ⏭ ఉద్యోగాల పేరు చెప్పి రూ.6 కోట్లతో భద్రాచలం ఎమ్మెల్యే పీఏ జంప్




**టి మీడియా , ఆగస్టు 28, హైదరాబాద్ బ్యూరో :**
ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి భద్రాచలం ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ నిరుద్యోగుల నుంచి రూ.కోట్లు దండుకొని చివరకు పరారయ్యాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇతగాడి ఆగడాలు ఒక్కొక్కటిగా బయట పడటంతో పలువురు బాధితులు పోలీసులు, ఎమ్మెల్యేను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని గురించి చెప్పుకొన్నారు. తమకు న్యాయం చేయాలని ఆయనను వేడుకున్నారు.
ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యోగాల పేరిట కొల్లగొట్టిన మొత్తం సుమారు రూ.6 కోట్లు ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు రాగా, బాధితులు ఆంధ్రప్రదేశ్? రాష్ట్రంలోనూ ఉన్నందున ఈ మొత్తం భారీగానే ఉంటుందని భావిస్తున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లోకి వచ్చినందున ప్రభుత్వం ఈయనకు ప్రత్యేక అవకాశాలు కల్పించిందని సదరు పీఏ నిరుద్యోగులకు మాయమాటలు చెప్పినట్లు సమాచారం.
మణుగూరు, బూర్గంపాడు, అశ్వాపురం తదితర చోట్ల ఉన్న సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికాడు. దీంతో ఒక్కో కొలువుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వద్ద కూడా రూ.10 లక్షల పైనే వసూలు చేసినట్లు తెలిసింది. ఓ ఆటోవాలా తన బంధువు కోసం రూ.10 లక్షలు, ఓ ప్రముఖుడు టెక్నికల్ ఇంజినీరు జాబ్ కోసం రూ.30 లక్షలు, గ్రామ పంచాయతీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి రూ.10 లక్షలు ఇచ్చినట్లు సమాచారం. ఓ మహిళ వద్ద రూ.10 లక్షలు తీసుకోగా ఎమ్మెల్యేకు ఈ విషయం చెబుతానని అనగానే కొంత వెనక్కి ఇచ్చాడని తెలిసింది. తానుండే మణుగూరు చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు తన అత్తవారిల్లు ఉన్న ఏపీలోని శ్రీకాకుళంలోనూ ఉద్యోగాల పేరిట కాజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిన పోలీసులు బాధితులు తనను కలిశారని, పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో టాస్క్?ఫోర్స్ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వివరించారు. తన పీఏను సరెండర్ చేయాలని అధికారులను కోరానన్నారు. ఉద్యోగాల కోసం ఎవరూ డబ్బులు ఇవ్వరాదని సూచించారు. డీఎస్పీ అరుణ్? కుమార్ మాట్లాడుతూ ఈ మొత్తం వ్యవహారంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తామని వివరించారు. జాబ్?లు ఇప్పిస్తామంటే నమ్మొద్దు నిరుద్యోగులనే లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మాయమాటలు చెప్పి రూ.లక్షలు వసూలు చేసి నిండా ముంచేస్తున్నారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నప్పటికీ జాబ్? వస్తుందనే ఆశతో నిరుద్యోగులు డబ్బులు చెల్లించి మోసపోతున్నారు. డబ్బులు చెల్లిస్తే ఉద్యోగాలు వస్తాయనేది తప్పు అని యువత గ్రహించాలి. అలాంటి వారిని గుర్తిస్తే స్థానిక పోలీసు స్టేషన్?లో ఫిర్యాదు చేయడం ఉత్తమం.

# కులాలు-మతాలు వేరైనా.. బంధం ఒకటే

## ⏭ ఐక్యత చాటిన రాఖీ పండుగ

**టీ మీడియా ,ఆగస్టు 28 ,ఆళ్లపల్లి :**
ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పాడి పంటలు, కొండకోనల నడుమ ప్రకృతి ఒడిలో ఉన్న మండలంలోని గ్రామాలన్నీ ఉదయాన్నే పండుగ శోభతో విరబూసాయి. గ్రామీణ ప్రాంతాలలోని ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు, సోదరీమణుల కలకలాలతో ఆళ్లపల్లి పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**అన్ని మతాల సమ్మేళనం.. మత సామరస్యానికి ప్రతీక:**
కేవలం ఒక వర్గానికో లేదా మతానికో పరిమితం కాకుండా, రాఖీ పండుగ మండలంలో అన్ని మతాల ప్రజలు కలిసి జరుపుకునే సామరస్య పండుగగా నిలిచింది. హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదర సోదరీమణులు ఒక్కటై ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ మత సామరస్యాన్ని, సోదరభావాన్ని చాటారు. "రక్తసంబంధం కంటే ఆప్యాయత, రక్షణే గొప్పది" అనే సందేశాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి. మతం ఏదైనా, బంధం ఒకటేనంటూ మండల ప్రజలు ఐకమత్యాన్ని నిరూపించారు.

**ఆత్మీయ అనుబంధాల సందడి**
ఉదయాన్నే మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తమ సోదరుల నుదుట తిలకం దిద్ది, హారతులు ఇచ్చి, దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటూ మణికట్టుపై రంగురంగుల రాఖీలు కట్టారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు జీవితాంతం తోడుగా, రక్షణగా ఉంటామని మాట ఇస్తూ ప్రత్యేక కానుకలను అందజేశారు. పరస్పరం స్వీట్లు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

**పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు**
మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రత్యేకంగా రాఖీ వేడుకలు నిర్వహించుకున్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బందికి పలువురు మహిళలు రాఖీలు కట్టి వారి సేవలను కొనియాడారు. రాఖీ బంధం అనేది కేవలం దారం కాదు; అది నమ్మకం, బాధ్యత, అనురాగాల సమ్మేళనం. ఆళ్లపల్లి మండలంలో



అన్ని వర్గాల ప్రజలు ఒకే కుటుంబంలా కలిసిమెలిసి పండుగ చేసుకోవడం చాలా సంతోషదాయకం"ప్రశాంత వాతావరణంలో, ఆత్మీయ అనుబంధాల నడుమ మండలంలో రాఖీ వేడుకలు ఘనంగా ముగిశాయి.

# మాజీ ఎమ్మెల్యే కందాల కీ రాఖి కట్టిన నవవధువు

**టి-మీడియా ఆగష్టు 28,కూసుమంచి:**
పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి కి నవవధువు రాఖీ కట్టి తన సోదరి భావాన్ని చాటుకుంది. ప్రేమానురాగాల, అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా నిలిచే రాఖి పండుగ రోజునే తన వివాహం జరిగినందున, వివాహ వేడుకకి హాజరైన ఆయన కి నవవధువు రాఖీ కట్టడం విశేషమైంది.స్థానిక విజయరామ ఫంక్షన్ హల్ నందు, కూసుమంచి మండలం, పెరిక సింగారం గ్రామానికి చెందిన గోద శ్రీనివాసు గౌడ్ బిచంద్రకళ గౌడ్ కుమారుడు రాహుల్ గౌడ్ తో శుక్రవారం వధువు పూర్ణభవాని వివాహమైంది. కాగా వధూవరులను ఆశీర్వదించేందుకు విహ వివాహ వేడుకకు పాలేరు మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు.



ఆశీర్వదించిన అనంతరం, పెళ్లి పీటలపై నుంచి లేచి, పెళ్లి కుమార్తె పూర్ణ భవాని కందాల ఉపేందర్ రెడ్డి కి రాఖీ కట్టి సోదరి ప్రేమని చాటుకుంది.

# ‘ఏమీ మిగల్లేదు’– భూకంపంలా విరుచుకుపడ్డ జలప్రళయం

**⏭ ప్రత్యక్ష సాక్షుల కన్నీటి గాథలు!**

**టీ మీడియా , ఆగస్టు 28, ఢిల్లీ బ్యూరో :**

“ఉదయం 8.40 గంటలకు ఇంట్లో టిఫిన్ చేస్తున్నాను. అంతలోనే ‘తిమురే పట్టణం కొట్టుకుపోయింది, అక్కడ ఏమీ మిగల్లేదు’ అని జనాలు కేకలు వేస్తూ పరుగులు తీశారు. బయటకు వచ్చి చూసే సరికి పెద్ద భూకంపం వచ్చినట్లు అనిపించింది. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే కళ్లముందే మార్కెట్, ఇళ్లు నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయాయి”– నేపాల్‌లో సంభవించిన ఘోర జలప్రళయానికి ప్రత్యక్ష సాక్షి చెప్పిన భయానక మాటలివి. నేపాల్‌లోని రసువా, నువాకోట్ జిల్లాల్లో సంభవించిన వినాశకర వరదలు వందలాది కుటుంబాల్లో పూడ్చలేని విషాదాన్ని నింపాయి. ఇప్పటివరకు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, 800 మందికిపైగా ఆచూకీ గల్లంతైంది.

ఒకే కుటుంబంలో ఐదుగురు బలి– గిరి లాల్ గుండెకోత

తిమురేకు చెందిన చెత్త తరలించే ట్రక్ డ్రైవర్ 38 ఏళ్ల గిరి లాల్ జీవితం ఒక్క క్షణంలో చీకటిమయమైంది. ఆకస్మికంగా వచ్చిన రాకాసి వరద ఆయన భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలను ప్రవాహంలో కొట్టుకుపోయేలా చేసింది. ప్రస్తుతం అతడు కాఠ్‌మాండూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ‘నాకు ఇప్పుడు మిగిలింది నా భార్యాపిల్లల జ్ఞాపకాలు మాత్రమే. నాకు ఏమీ మిగల్లేదు’ అని కన్నీరుమున్నీరవుతున్నాడు.





అదే సమయంలో తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం పలువురు ఆస్పత్రుల వద్ద ఆశగా ఎదురుచూస్తున్నారు. గల్లంతైన వారి ఫొటోలను చూపిస్తూ, ఎవరైనా గుర్తుపడతారేమోనని కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు. కొన్ని మృతదేహాలను గుర్తించడం కూడా కష్టంగా మారిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వందలాది మంది ఆర్తనాదాలు అక్కడి పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

దేవిఘాట్‌లో సర్వస్వం కోల్పోయిన ప్రజలు

నువాకోట్ జిల్లాలోని దేవిఘాట్ ప్రాంతంలో వరద సృష్టించిన విధ్వంసం వర్ణనాతీతం. ఈ ప్రాంతం జల విధ్వంసానికి పూర్తిగా రూపురేఖల్ని కోల్పోయింది. 35 మోటారు వంతెనలు, 45 వేలాడే వంతెనలు, 40 కిలోమీటర్ల మేర రోడ్డు కొట్టుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. ‘నా ఇల్లు పూర్తిగా మునిగిపోయింది. గ్రామంలో ఇద్దరు ముగ్గురు తప్ప మిగతావారు సురక్షితంగా ఉన్నా, తినడానికి తిండి, ఉండటానికి నీడ లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు’ అని స్థానికుడు జనక్ బహదూర్ నేపాలీ వాపోయాడు. నిమిషాల వ్యవధిలో కొండచరియలు, బురద పేరుకుపోవడంతో అనేక మంది శిథిలాల కింద పూడుకుపోయారని స్థానికులు అనుమానిస్తున్నారు.

యాత్రికుల ఆచూకీ కోసం భారత ఆందోళన

కైలాస మానససరోవర్, గోసైంకుండ యాత్రలకు వెళ్లిన 300 మందికిపైగా భారతీయ పర్యటకులు ఈ ప్రాంతాల్లో చిక్కుకుపోవడం లేదా గల్లంతు కావడంపై న్యూఢిల్లీలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి 37.5 టన్నుల సహాయక సామగ్రిని విమానంలో కాఠ్‌మాండూకు తరలించారు. ఇందులో అత్యవసర మందులు, ఆహార సామగ్రి, తదితర వస్తువులు ఉన్నాయి. కాఠ్‌మాండూ, బీజింగ్‌లోని భారత రాయబారులతో కూడా ఈ పరిస్థితిపై మంత్రి చర్చించారు. నేపాల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతను నిర్ధరించడం, వారి ఆచూకీ తెలుసుకోవడమే తక్షణ ప్రాధాన్యం అని జైశంకర్ తెలిపారు.

నేపాల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్మెంట్ అథారిటీ ప్రకారం 800 మందికిపైగా గల్లంతైనట్లు సమాచారం. వీరిలో సుమారు 579 మంది వరకు పర్యటకులు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ ప్రకారం కూడా దాదాపు 300 మందికిపైగా భారతీయ పర్యటకులు ఆ గల్లంతైన వారిలో ఉన్నారు.

ప్రాణాలతో బయటపడ్డ కన్నడిగుడితో మాట్లాడిన డీకే

వరద నుంచి త్రుటిలో తప్పించుకున్న కర్ణాటకకు చెందిన మల్లినాథ్ అనే యాత్రికుడితో కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వీడియో కాల్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. వరదలు సంభవించడానికి 10 నిమిషాల ముందే తాను అక్కడి నుంచి తప్పించుకున్నానని మల్లినాథ్ తెలిపారు. అతని ఆరోగ్యం, భద్రత గురించి ఆరా తీసిన ముఖ్యమంత్రి వెంటనే తిరిగి రావొద్దని, మరికొంత సమయం సురక్షిత ప్రాంతంలోనే ఉండాలని సూచించారు. ఇక నేపాల్‌లో సంభవించిన ఈ ఘోర విపత్తు వందల కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియక, ఒంటరైన వందలాది మంది తమ వారి ఆచూకీ కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎంపీ గ్రాంట్ ద్వారా సీహెచ్‌సీ చింతూరుకు నూతన అంబులెన్స్

**⏭ నేటి నుంచి ప్రజలకు అత్యవసర వైద్య సేవలు**

**టీ.మీడియా,ఆగస్టు28,,చింతూరు:**

చింతూరు డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు మరో కీలక ముందడుగు పడింది. అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి తనూజారాణి ఎంపీ గ్రాంట్ ద్వారా చింతూరు ఆసుపత్రికి నూతన అంబులెన్స్‌ను సమకూర్చారు. ఈ అంబులెన్స్ సేవలు నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.ఈ సందర్భంగా చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభం నోఖ్వాల్, మాట్లాడుతూ, చింతూరు డివిజన్ భౌగోళికంగా విస్తృతంగా ఉండటంతో పాటు అధిక సంఖ్యలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఉన్నందున అత్యవసర సమయాల్లో రోగులను త్వరితగతిన ఆసుపత్రులకు తరలించేందుకు అంబులెన్స్ సేవలు ఎంతో కీలకమని తెలిపారు.





ఈ అంబులెన్స్ సేవలు ముఖ్యంగా అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఉన్న రోగులు, గర్భిణీలు, ప్రమాద బాధితులు, వృద్ధులు మరియు మారుమూల ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అంబులెన్స్‌ను ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంచేందుకు ఐటీడీఏ చింతూరు తరఫున ప్రత్యేకంగా డ్రైవర్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. అంబులెన్స్ నిర్వహణ, వినియోగం మరియు సేవలను సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.చింతూరు డివిజన్‌లో అత్యవసర వైద్య సేవలను మరింత వేగంగా, సమర్థవంతంగా అందించడంలో ఈ నూతన అంబులెన్స్ కీలకపాత్ర పోషిస్తుందని ప్రాజెక్ట్ ఆఫీసర్ తెలిపారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను సమీపంలోని వైద్య కేంద్రాలకు, అవసరమైన సందర్భాల్లో ఉన్నత స్థాయి ఆసుపత్రులకు సకాలంలో తరలించేందుకు ఈ సేవలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ రక్షణకు, అత్యవసర వైద్య సేవలకు ఈ అంబులెన్స్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చింతూరు డివిజన్ ప్రజలకు ప్రాజెక్ట్ ఆఫీసర్ విజ్ఞప్తి చేశారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి వఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా,ఆగస్ట్28 ముదిగొండ :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వికలాంగుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ఎల్. భద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారపంగు జానీ మాదిగ, ఎంఎస్పీ మాజీ మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరరావు మాదిగ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ ముదిగొండ మండల అధ్యక్షుడు గుంజులూరు రాంబాబు మాదిగ, ఉపాధ్యక్షుడు షేక్ సైదా పాషా, ఎంఎస్పీ వెంకటాపురం గ్రామ అధ్యక్షుడు సురేష్ మాదిగ, మేడిపల్లి విహెచ్‌పిఎస్ గ్రామ అధ్యక్షురాలు సరూప రాణి, మండల నాయకులు కోటయ్య మాదిగ, నాగేశ్వరరావు



మాదిగ, జాఫర్, మానస, లక్ష్మయ్యలతో పాటు విహెచ్‌పిఎస్ వెంకటాపురం గ్రామ కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకుంటే బడులకు తాళాలు



**⏭ మూడేళ్లుగా పెండింగ్..**

**⏭ కలెక్టర్‌కు కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి**

**టీ.మీడియా,ఆగస్టు28, సింగరేణి(కారేపల్లి):**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ‘మన ఊరు--మన బడి’ కార్యక్రమం కింద చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17లోగా బిల్లులు విడుదల చేయకుంటే,తాము పనులు చేసినప్పటికీ బిల్లులు అందని పాఠశాలలకు తాళాలు వేసి నిరసన తెలపాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హెచ్చరించింది.ఈ మేరకు శుక్రవారం ‘మన ఊరు--మన బడి’ పథకంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌కు వినతిపత్రం అందజేశారు.పనులు పూర్తి చేసి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంపై నమ్మకంతో అప్పులు చేసి పాఠశాలల్లో పనులు పూర్తి చేశామని,బిల్లులు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయామని పేర్కొన్నారు.అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు పెరుగుతుండటంతో కుటుంబాలను పోషించుకోవడమే కష్టంగా మారిందన్నారు.కొందరు కాంట్రాక్టర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని,పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింత దయనీయంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం లోపు పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అప్పటిలోగా బిల్లులు చెల్లించని పక్షంలో గత్యంతరం లేక తాము పనులు చేసిన పాఠశాలలకు తాళాలు వేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని,ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి తమను అప్పుల బాధ నుంచి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ.వసంతరావు, వీ.రామిరెడ్డి,గడిపర్తి వీరభద్రరావు, ఏసుబాబు, ఎన్.శ్రీనివాసరావు, రఘు తదితరులు

## పువ్వాడ ఉదయ నగర్ లో ఇల్లు కూల్చివేత



**⏭ సర్పంచ్ అండదండలతోనే రెచ్చిపోయిన మూక**

**⏭ నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**టీ.మీడియా,ఆగస్టు28,ఖమ్మం :**

జిల్లా కేంద్రం కు అతి సమీపంలో గల రఘునాధపాలెం మండల పరిధిలోని పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో గురువను రాత్రి పేద లంబాడి గిరిజన మహిళ భూక్య నాగేంద్ర అనే మహిళ ఇంటిని కొందరు కూల్చి వేశారు. గురువారం ఉదయం సంఘటన స్థలానికి సందర్శించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుంతేటి వీరభద్రం , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీను , బహుజన జెఏసి నాయకులు సంగమేశ్వర రావు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక పేద గిరిజన మహిళ ఇంటిని రాత్రిపూట ఎవరూ లేని సమయంలో కూల్చివేయటం దారుణమని విమర్శిస్తూ ఈ ఘటన వెనుక రౌడీ శీటర్లతోపాటు గంజాయి బ్యాచ్ ఉన్నట్లు ఆరోపించారు. దీని వెనుక తనకు తాను సిపిఐ నాయకుడిగా ప్రకటించుకుంటున్న యాకోబ్, ఎలుక శివ , స్థానికుడు, మాజీ ఉప సర్పంచ్ భర్త వీరన్న , ప్రస్తుత సర్పంచ్ అనుచరులు ఇస్మాయిల్, వడ్లకుంట శివ మరి కొంతమంది ఈ ఇల్లు కూల్చివేతల్లో పాల్గొన్నట్లు స్థానికులు ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారని తెలిపారు. అధికార పార్టీ కాంగ్రెస్ కు చెందిన పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ సిద్ధిక్ ప్రోబలం సహాయ సహకారాల కారణంగానే ఈ మూక ఈ దారుణానికి పొడిగట్టిందని ఆరోపించారు. గతంలో కూడా ఇదే విధమైన సంఘటన జరిగితే దీనిపై రఘునాధపాలెం పోలీస్ స్టేషన్లో , స్థానిక తాసిల్దారు కు కూడా ఫి ర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూల్చి వేసిన ఇంటిని పునర్ నిర్మించి, ఇంటిలోని సామాన్లను ధ్వంసం చేసిన దానికి నష్టపరిహారం నిందితులనుండే వసూలు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పువ్వాడ ఉదయ నగర్ లో తరచు సంభవించటం అక్కడి పరిపాలన వ్యవస్థను , అక్కడి శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. ఉన్నత అధికారులు ఇప్పటికైనా పువ్వాడ ఉదయ నగర్ పై దృష్టి సారించాలని , అక్కడి ప్లాట్ల క్రయవిక్రయాలపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉదంతంపై జిల్లా కలెక్టర్ తో పాటు ఖమ్మం పోలీస్ కమిషనర్లకు సోమవారం పలు సంఘాల నాయకులు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటించారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, పువ్వాడ ఉదయ నగర్ లో జరిగే పలు అంశాలపై ప్రశ్నించడం కారణంగా, నాగేంద్ర ఆమె బంధువు కావడం ఇల్లు కూల్చివేతకు మరో కారణం అంటూ వివరించారు. వ్యక్తిగత విషయాలలో ప్రతిష్టకు పోయి అమాయక, పేద లంబాడి మహిళ భూక్య నాగేంద్ర ఇల్లు కూల్చివేతకు సిద్ధమైన వీరిని వెంటనే అరెస్టు చేయాలని, వీరందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్ల నాగమణి, ఏ.

# ‘మద్యం డాన్’కు ఎక్సైజ్ దాసోహమా..?

- సింగరేణిలో సిండికేట్‌దే ‘స్పెషల్ రూల్’..?
- బెల్ట్ షాపులపై ఎక్సైజ్‌కు బదులు గుమస్తాల ‘దాడులు’..?
- “బాటిల్‌కు రూ.20 ఎక్కువైనా మా దగ్గరే కొనాలి” అంటూ హుకుం..?
- తెరవెనుక చక్రం తిప్పుతున్న ఆ ‘షాడో డాన్’ ఎవరు..?







**టీ మీడియా,ఆగస్టు28,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మద్యం వ్యాపారం చుట్టూ వినిపిస్తున్న ఆరోపణలు రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తున్నాయి.అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ ఒకవైపు ఉండగా,మరోవైపు మద్యం సిండికేట్‌కు సంబంధించిన గుమస్తాలు,ఓ ‘షాడో మద్యం డాన్’ మనుషులుగా చెప్పుకుంటున్న కొందరు బెల్ట్ షాపులపై పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు మండలంలో కలకలం రేపుతున్నాయి.బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం ఉందో లేదో తనిఖీ చేయాల్సింది ఎవరు..?ఎక్సైజ్ అధికారులా..? మద్యం దుకాణాల గుమస్తాలా..? అనే ప్రశ్న ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది.బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు మౌనంగా ఉంటే,ప్రైవేటు వ్యక్తులు అక్కడికి వెళ్లి “ఈ మద్యం ఎక్కడ కొన్నారు..?”అని ప్రశ్నించడం,తమ వద్దే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు రావడం వెనుక అసలు కథేంటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**రూ.20 ఎక్కువైనా ‘మా దగ్గరే’ కొనాలా..?**

వేరే పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వెళ్లిన కొందరు బెల్ట్ షాపుల నిర్వాహకులు అక్కడ ఎమ్మార్పీ ధరకు మద్యం కొనుగోలు చేసి తీసుకొచ్చి తమ షాపుల్లో పెట్టుకున్నట్లు సమాచారం.అయితే విషయం తెలుసుకున్న సిండికేట్‌కు సంబంధించిన వ్యక్తులు అక్కడికి వచ్చి ప్రశ్నించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.“మండలంలోని నాలుగు మద్యం దుకాణాల్లో ఒక దుకాణం నుంచి మేము మద్యం సరఫరా చేస్తున్నాం.బయట ప్రాంతాల నుంచి మద్యం తీసుకొచ్చి ఇక్కడ అమ్మకూడదు.బాటిల్‌కు రూ.20 అదనంగా ఉన్నా మా దగ్గరే కొనాలి” అంటూ ఒత్తిడి చేస్తున్నారని కొందరు వాపోతున్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా తమ మాట వినకుండా బయట నుంచి సరుకు తీసుకొస్తే మద్యం సీసాలను తీసుకెళ్తామని, “ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. దిక్కున్న చోట చెప్పుకోండి” అనే ధోరణిలో బెదిరిస్తున్నారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

**ఎక్సైజ్ ‘పవర్’ సిండికేట్ చేతుల్లోకి వెళ్లిందా..?**

ఇక్కడే ప్రజల నుంచి కీలకమైన ప్రశ్నలు ఎదురవుతున్నాయి.అక్రమ మద్యం నిల్వలపై తనిఖీలు చేయడం ఎక్సైజ్ శాఖ పని.నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాల్సింది సంబంధిత అధికారులు.మద్యం స్వాధీనం చేసుకోవాల్సి వచ్చినా చట్టపరమైన విధానంలో అధికారులే చేయాలి.అలాంటప్పుడు ప్రైవేటు వ్యక్తులు బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి తనిఖీల తరహాలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా ఎక్సైజ్ శాఖ ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సిండికేట్‌కు ఎక్సైజ్ శాఖ ఏమైనా ‘ప్రత్యేక అధికారాలు’ ఇచ్చిందా.. లేక అధికారుల మౌనాన్ని అవకాశంగా తీసుకొని సిండికేట్ తనదైన రాజ్యాన్ని నడుపుతోందా..? అంటూ మండలంలో చర్చ సాగుతోంది.మద్యం ఏరులై పారుతోందా..? అసలు సరుకు ఎక్కడిది..?మండలంలో బెల్ట్ షాపులకు మద్యం ఏ మార్గంలో చేరుతోంది..? లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి ఎంత సరుకు బయటకు వెళ్తోంది..? ఎమ్మార్పీకి మించి విక్రయాలు జరుగుతున్నాయా..? ఒకే దుకాణం నుంచి హోల్‌సేల్ పేరుతో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణల్లో నిజమెంత..?అనే అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.అదేవిధంగా మార్కెట్లో తిరుగుతున్న మద్యం అసలైనదేనా..? ఎక్కడైనా కల్తీకి ఆస్కారం ఉందా..? అనే అనుమానాలకు తెరదించేందుకు స్టాక్,బ్యాచ్ నంబర్లు,కొనుగోలు––విక్రయ రికార్డులను అధికారులు తనిఖీ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది.

**అసలు ఆ ‘షాడో డాన్’ ఎవరు..?**

సింగరేణి మండలంలోని మద్యం వ్యాపారాన్ని తెరవెనుక నుంచి ఓ వ్యక్తి శాసిస్తున్నాడనే ప్రచారం స్థానికంగా సాగుతోంది.అతని కనుసన్నల్లోనే కొందరు వ్యక్తులు పనిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అసలు అలాంటి వ్యక్తి ఉన్నాడా..?ఉంటే మద్యం దుకాణాలతో అతనికి సంబంధమేంటి..?బెల్ట్ షాపులకు సరుకు సరఫరాపై పెత్తనం చెలాయించే ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది..?ఎవరి అండతో ఈ వ్యవహారం సాగుతోంది..?అనే ప్రశ్నలకు అధికారుల విచారణే సమాధానం చెప్పాల్సి ఉంది.

ఆరోపణలపై జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందంతో తనిఖీలు నిర్వహించి, సిండికేట్ వ్యవస్థ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ప్రజలు కోరుతున్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారు ఎవరైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకొని, ప్రైవేటు వ్యక్తులు అధికారుల తరహాలో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపైనా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

**‘దిక్కున్న చోట చెప్పుకోండి’.. ఇదెవరి ధైర్యం..?**

“మా దగ్గరే మద్యం కొనాలి.. బయట నుంచి తెచ్చి విక్రయించకూడదు..బాటిల్‌కు రూ.20 ఎక్కువైనా మా దగ్గరే తీసుకోవాలి..లేకపోతే సరుకు తీసుకెళ్తాం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి”అంటూ సిండికేట్‌కు సంబంధించిన కొందరు వ్యక్తులు బెదిరిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.ప్రైవేటు వ్యక్తులు నిజంగానే ఈ తరహాలో వ్యవహరిస్తుంటే వారికి అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది..? వారి వెనుక ఎవరున్నారు..?ఎక్సైజ్ శాఖకు ఈ వ్యవహారం తెలియదా..?తెలిసినా చర్యలు ఎందుకు లేవు..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అధికారులు మౌనంగా ఉంటే ‘సిండికేటే చట్టం.. డాన్ మాటే శాసనం’ అనే పరిస్థితి ఏర్పడుతుందా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# అమెరికాలో హైదరాబాద్ యువతి హత్య

- ఆగ్రాలో నిందితుడి అరెస్ట్ చేసిన పోలీసులు



**మీడియా,ఆగస్టు28, హైదరాబాద్ బ్యూరో :** అమెరికాలో హైదరాబాద్ యువతి నిఖిత హత్య కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అర్జున్ శర్మ పోలీసులకు చిక్కాడు. ఆగ్రాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో తల దాచుకున్న అతడిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వెంటనే నిందితుడిని దిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అమెరికా పోలీసుల అభ్యర్థన మేరకు అతడిని ఆ దేశానికి అప్పగించే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలంగాణ పోలీసులు వెల్లడించారు.హైదరాబాద్‌లోని లాలాగూడ విజయపురి కాలనీకి చెందిన ఆనంద్ అనే వ్యక్తి కుమార్తె నిఖిత గొడిశాల(27) ఎంఎస్ చదివేందుకు నాలుగేళ్ల క్రితం అమెరికాకు వెళ్లారు. ఈ ఏడాది జనవరి 2న కనిపించడం లేదంటూ ఆమె మాజీ రూమ్మేట్ అర్జున్ శర్మ అమెరికాలోని పోలీసులకు కంప్లైంట్? చేసి తిరిగి ఇండియాకు వచ్చేశాడు. దీంతో అనుమానం వచ్చిన అమెరికా పోలీసులు జనవరి 3న అతని అపార్టుమెంట్‌లోని ఫ్లాట్?ను పరిశీలించగా అక్కడ నిఖిత మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ఆమె శరీరంపై కత్తిపోట్లు కూడా ఉన్నట్లు అమెరికా పోలీసులు గుర్తించారు. గతేడాది డిసెంబరు 31నే ఆమె హత్య జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించి భారత్‌లోని నిఖిత కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు.

మరోవైపు, అర్జున్ అమెరికా నుంచి పారిపోయినట్లు గుర్తించిన పోలీసులు భారతదేశ అధికారులను సంప్రదించారు.

డబ్బులు తిరిగి ఇవ్వమన్నందుకే హత్య నిఖిత తండ్రిని ఈ ఘటనపై వివరాలు అడగగా తన కుమార్తె వద్ద అర్జున్ శర్మ అప్పు చేశాడని, ఆ డబ్బులు ఇవ్వమని అడిగినందుకు హత్య చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే నిందితుడిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రక్రియను చేపట్టారు. ఈ కేసు విచారణలో భాగంగానే అతడు ఆగ్రాలో ఉన్నట్లు నిఘా వర్గాల ద్వారా కనిపెట్టిన పోలీసులు అరెస్టు చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అప్పగించారు.నిఖిత, అర్జున్ శర్మకు అమెరికాలో చదువుకునే సమయంలోనే పరిచయం ఏర్పడినట్లు అధికారులు చెబుతున్నారు. కొంతకాలం ఇద్దరూ కలిసి నివసించారని, అనంతరం ఉద్యోగాల్లో చేరినట్లు వివరంచారు. అర్జున్ శర్మ ఉద్యోగం కోల్పోయిన తర్వాత నిఖిత నుంచి డబ్బులు తీసుకున్నారని సమాచారం. ఆర్థిక విషయాల్లో చెలరేగిన వివాదంతోనే నిందితుడు నిఖితను హతమార్చి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.ఆర్థిక లావాదేవీల వివాదమే? : 4 వేల డాలర్లు తిరిగి చెల్లిస్తానంటూ నిఖితను 2025 డిసెంబర్ 31న తన అపార్ట్‌మెంట్‌కు పిలిచిన అర్జున్ శర్మ హత్యకు పాల్పడినట్లు అమెరికా పోలీసులు అనుమానిస్తున్నారు. అనంతరం నిఖిత కనిపించడం లేదంటూ పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చాడని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. ఆమె క్రెడిట్ కార్డు నుంచి సుమారు 4 నుంచి 5 వేల డాలర్లు తీసుకున్నట్లు అమెరికా పోలీసులు పేర్కొన్నారు.నిఖిత హత్య కేసుపై దర్యాప్తు చేపట్టిన అమెరికా పోలీసులు అర్జున్ శర్మ ఆమెపై హత్య, దాడికి పాల్పడినట్లు అభియోగాలు నమోదు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో గాలింపు చేపట్టి ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేశారు. ఇదే సమయంలో హైదరాబాద్‌లోని లాలాగూడ పోలీస్‌స్టేషన్‌లోనూ అర్జున్ శర్మపై కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అతడి ఆచూకీ ఆగ్రాలో ఉన్నట్లు తెలంగాణ పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు.

# వినూత్నంగా రక్షాబంధన్ వేడుక



- గొప్ప సందేశం ఇచ్చిన విద్యార్థులు!టీ

**మీడియా,ఆగస్టు28,ఆదిలాబాద్:** రాఖీ పౌర్ణమి వచ్చిందంటే చాలు తోడబుట్టిన అక్కా చెల్లిల్లు ఆనందగా అన్న దమ్ముల్లకు రాఖీలు కడుతూ మురిసిపోతారు. ఆ బంధం అంత బలమైనది. ఉమ్మడి ఆదిలాబాద్ లో మాత్రం ఈ బందం జన్మ జన్మలది అంటున్నారు అక్కడి విద్యార్థులు. నిర్మల్ జిల్లా జామ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వృక్షాలను రక్షిద్దాం అంటూ వృక్ష రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృక్షాలకు రాఖీలు కట్టి చెట్లతో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఈరోజు తమ పాఠశాల ఆవరణలోని చెట్లకు రాఖీలు కట్టారు. అటవీ సంరక్షణ అధికారి నజీర్ ఖాన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు పర్యావరణహితంగా కదంబ ఫలానికి తాటి నార ను ఉపయోగించి ప్రత్యేక రాఖీలను తయారు చేశారు. అనంతరం సామూహికంగా పాఠశాల ఆవరణలోని ప్రతి ఒక్క చెట్టుకు రాఖీలను కట్టారు. సదరు చెట్లను కాపాడుకుంటాం అని తెలిపారు.

# మాజీ ఎంపీ నామ కు రాఖీ కట్టిన సోదరి ధనమ్మ



**టీ మీడియా ,ఆగష్టు 28 , ఖమ్మం:** నెహ్రూనగర్‌లోని వరలక్ష్మి నిలయం నందు శుక్రవారం రక్షాబంధన్ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావుకు ఆయన సోదరి ధనమ్మ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సోదరి ధనమ్మ నామ నాగేశ్వరరావును ఆశీర్వదించి, మిఠాయి తినిపించారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

# డీసీసీ కార్యదర్శిగా దారావత్ భద్రు నాయక్

- పార్టీకి చేసిన సేవలకు దక్కిన గుర్తింపు
- అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**టీ మీడియా,ఆగస్ట్28,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీలో సింగరేణి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్కు కీలక స్థానం లభించింది.ఆయనను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా పార్టీ అధిష్ఠానం నియమించింది.సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ,కార్యకర్తలకు అండగా నిలుస్తున్న భద్రు నాయక్‌కు జిల్లా కమిటీలో సముచిత స్థానం కల్పించడంపై మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న భద్రు నాయక్ సేవలను గుర్తించి డీసీసీ కార్యదర్శిగా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు.రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీ మరింత బలోపేతానికి ఆయన తనవంతు పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.డీసీసీ కార్యదర్శిగా నియమితులైన దారావత్ భద్రు నాయక్‌ను భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్,జిల్లా నాయకులు భీముడు నాయక్,మండల నాయకులు భగవాన్ దాస్,రాందాస్ నాయక్, తారాచంద్, బాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హర్ష నాయక్,మండల పార్టీ కోఆర్డినేటర్ గాంధీ,ఉప సర్పంచ్ భిక్కులాల్,ఈర్య నాయక్,మోతిలాల్, మహేష్, సుమ, పద్మ, భూలి,జ్యోతి తదితరులు అభినందనలు తెలిపారు.